# పరశురాముడు



ఋచీక మహర్షి భృగు వంశంలో పుట్టిన మహా ముని. ఆయన పత్ని గాధిరాజు పుత్రిక అయిన సత్యవతి. ఒకానొక సమయంలో సత్యవతి భర్త అయినటువంటి ఋచీక మహర్షిని తనకూ, తన తల్లికీ పుత్రులు కావాలి అని వేడుకుంది. సరే అని ఋచీక మహర్షి రెండు పాత్రలను తీసుకుని ఆ పాత్రలలో భోజనం సిద్ధం చేసి, రెండు పుణ్య మంత్రాలు - బ్రహ్మ మంత్రం, క్షాత్ర మంత్రం తో ప్రోక్షణ చేసి, మాధ్యాహ్నిక స్నానానికి వెళ్ళాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

సత్యవతి భర్త వచ్చేలోపల తాను త్వరగా తల్లి కావాలి అనే బలమైన కోరికతో త్వర పడి పొరపాటున క్షాత్ర మంత్ర సిద్ధమైన పాత్రని తీసుకుని భోజనం కాపించింది. బ్రహ్మ మంత్ర సిద్ధమైన పాత్రని తల్లికి ఇచ్చి ఆ పాత్రలో ఉన్న పదార్థాన్ని భక్షించమని చెప్పింది.

ఈ లోపల ఋచీక మహర్షి వచ్చి, పరిస్థితి గమనించి తన భార్య అయిన సత్యవతికి అపర ఆవేశంకల, చంపడానికి వెనకాడని క్రూర ప్రవృత్తి కల కొడుకు పుడతాడు అని, అత్తకి బ్రహ్మ విద్యలు నేర్చిన కొడుకు పుడతాడు అని తెలిపాడు.

సత్యవతి వెంటనే తన కొడుకు సాధువుగా ఉండాలి అని పతి పాదాలు పట్టుకుని కోరింది. సరే , అయితే నీ కొడుకు సాధువుగాను, నీ మనుమడు తీవ్ర స్వభావుడిగా పుడతాడు అని అనుగ్రహించాడు.

ఆ ఫలితంగా సత్యవతికి జమదగ్ని పుట్టాడు. ఆమె తల్లికి మహా మహిమాన్వితుడయిన విశ్వామిత్రుడు జన్మించాడు. ఈయన గాయత్రీ మంత్ర రచయిత.

జమదగ్నికి రేణుక వల్ల అపర నారాయణ స్వరూపుడయిన భార్గవ రాముడు జన్మించాడు.ఇది ఆ నారాయణ మూర్తి ఆగ్రహ స్వరూప అవతారం.

సరే ఇది ఇలా ఉండగా, హైహయ దేశ రాజు అయిన కార్తవీర్యార్జునుడు దత్తాత్రేయుడిని పూజించి సహస్ర బాహుడిగా అమిత తేజస్సుతో వెలుగుతూ ఉండేవాడు. ఒక రోజు కార్తవీర్యార్జునుడు వేటకు వెళ్ళి, వేటలో అలసిపోయి దగ్గరలో ఉన్న జమదగ్ని మహర్షి ఆశ్రమానికి వెళ్ళాడు.


PDF created with pdfFactory trial version www.pdffactory.com

అప్పుడు జమదగ్ని వచ్చిన రాజుకి, అతడి అనుచరులకి హోమధేనువు నుండి అమృతప్రాయమైన భోజనాదులు సృష్టించి వారికి ఆతిధ్యమిచ్చాడు.

ఆ సమయంలో భార్గవ రాముడు ఆశ్రమంలో లేడు. రాజు ఆ ధేనువు తనకి కావాలి అని అడుగగా జమదగ్ని ఒప్పుకోలేదు. అందుకని కార్తవీర్యార్జునుడు ఆ హోమధేనువుని బలాత్కారంగా హరించి మాహిష్మతీ పురానికి చేరుకున్నాడు. భార్గవ రాముడు ఆశ్రమానికి తిరిగి వచ్చి హోమధేనువు కనపడకపోవటం చూసి ఆగ్రహోదగ్రుడై, కార్తవీర్యార్జునుడి మీదకి వెళ్ళి చిత్రవధ చేసి అతడిని అంతం చేశాడు.

మహారాజుని చంపిన పాపం పోవడానికి జమదగ్ని తన కొడుకుని తీర్థ యాత్రలకి పంపాడు. కొద్ది రోజుల తరువాత భార్గవ రాముడు లేని సమయంలో కార్తవీర్యార్జునుడి కుమారులు వచ్చి ధ్యానంలో ఉన్న జమదగ్ని తల నరికి వెళ్ళారు.

తీర్థ యాత్రల నుండి తిరిగి వచ్చిన భార్గవ రాముడికి తల్లి ఎదురు పడి ఇరువై ఒక్క మారులు గుండెలు బాదుకుంటూ తండ్రిని రాజకుమారులు చంపిన వైనం తెలియచేస్తూ ఏడ్చింది.

ఉగ్రుడయిన భార్గవ రాముడు ఆ రాజకుమారులందరినీ తన గండ్ర గొడ్డలితో నరికి వేశాడు. అలా తన తల్లి ఇరువై ఒక్క సార్లు రొమ్ము బాదుకున్న దానికి ప్రతీకారంగా దుష్ట ప్రవృత్తి కల రాజులని ఇరువై ఒక్క మారులు వెదికి వెదికి వధించాడు. వారి రక్తంతో తన తండ్రికి తర్పణం విడిచాడు.



PDF created with pdfFactory trial version www.pdffactory.com

శమంతక పంచకము అనే ప్రదేశంలో తాను వధించిన రాజుల రక్తపుటేరులతో తొమ్మిది మడుగులు ఏర్పరిచాడు. తండ్రి తలని మొండెంతో సంధించి గొప్ప యాగం చేశాడు. పితృ ఋణం తీర్చుకున్నాడు.

క్షత్రియ మర్దనం అనే యజ్ఞంలో పరశువుని ఉపయోగించాడు కాబట్టి పరశురాముడు అనే పేరు కలిగి ధన్యుడయ్యాడు.

అదర్రా పిల్లలూ పరశురాముడి కథ.

Keywords: paraSurAma avatAram. paraSurAmuDu, paraSurAmuDu, ganDra goDDali, satyavathi, ruchIka maharshi, gAdhi rAju, kaushikuDu, viShwAmitruDu, rAjulu, rENuka ఇ jamadagni, paraSuvu, kshatriya, Samantaka pancakam, gAyatrI mantram.



PDF created with pdfFactory trial version www.pdffactory.com